
## ఒక్క అవకాశం..
## వార్డును అభివృద్ధి చేసి చూపుతా..

### 14వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి తబస్సుమ్ సుల్తానా



బాన్సువాడ, బతుకమ్మ :ఒక్క అవకాశం ఇస్తే బాన్సువాడ మున్సిపాలిటీ పరిధి లోని 14వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి తబస్సుమ్ సుల్తానా ఓటర్లను కోరారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.14వ వార్డు అన్ని విధాలుగా వెనుకబడి ఉందని, గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని , అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మించడానికి కృషి చేస్తానని వెల్లడించారు. విధ్యుత్ లైట్లు, సీసీ రోడ్లు నిర్మిస్తానని తెలిపారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, కోటగిరి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



భిక్కనూరు, బతుకమ్మ : ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన భిక్కనూరు మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది . హరిజనవాడకు చెందిన అమట్లే జనార్ధన్ (43) కొచ్చెరువు లో కాలకృత్యాల కోసం చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఈత రాక చనిపోయి తేలాడని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి మృతుని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వంలోనే భీమ్ గల్ పట్టణాభివృద్ధి

### చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ను గెలిపించండి


### కానిస్టెన్సీ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్



భీమ్ గల్, బతుకమ్మ:భీమ్ గల్ పట్టణాభివృద్ధి కేవలం అధికారంలో ఉన్న ప్రజా ప్రభుత్వంనే సాధ్యమని బాల్కొండ కానిస్టెన్సీ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వానికి అండగానిలవండి, మున్సిపాలిటీ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందించాలని,గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు. ఒక్క భీంమ్ గల్ పట్టణానికే 200 లకు పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని,ఇప్పుడు ఆ ఇండ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భీమ్ గల్ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని అన్నారు. పట్టణ అభివృద్ధిని గత ప్రభుత్వం పక్కన పెట్టిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వం ప్రతి వార్డులో మురికి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సదుపాయం కొరకు రూ.54 కోట్ల నిధులను మంజూరు చేసిందని, పనులన్నీ నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు.పట్టణంలో గల కేజీబీవీ పాఠశాలను రూ.40 లక్షల నిధులతో మరమ్మతులు చేయించి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. భీమ్ గల్ మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కార్పొరేషన్ల ఛైర్మెన్లు మానాల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయానికి పునాది ఆత్మవిశ్వాసం

ఏర్గట్ల, బతుకమ్మ :జీవితంలో ఏదైనా సాధించడానికి ఆత్మవిశ్వాసం ఉండాలని, అది ఉన్ననాడు ఏ రంగంలోనైనా ఉన్నత విజయాలు సాధిస్తారని, ముఖ్యంగా విద్యార్థులు మంచి ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండాలని ఏర్గట్ల మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు పేర్కొన్నారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి తెలుగు, హిందీ ప్రతిభ పరీక్షకు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు మంచి సందేశాన్ని అందించారు. ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం కలుగుతుందని ఇంత చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన మండల తెలుగు ఉపాధ్యాయులను, హిందీ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్లుగా ఉన్నటు వంటి ఏర్గట్ల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మను, గంగాధర్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీ పరీక్షలలో మండల స్థాయిలో తెలుగు విభాగంలో మొదటి స్థానం జక్కని వైష్ణవి, జడ్పీహెచ్ఎస్ వేర్గట్ల, రెండవ స్థానం జక్కుల చందన, కేజీబీవీ బాలికల పాఠశాల ఏర్గట్ల కైవసం చేసుకోగా, హిందీ విభాగంలో మొదటి స్థానం సందీప్ జెడ్పిహెచ్ఎస్ ఏర్గట్ల, రెండవ స్థానం అక్షర, జెడ్పిహెచ్ఎస్ గుమ్మిర్యాలు కైవసం చేసుకున్నారు. బహుమతులు సాధించిన



విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తపస్ అధ్యక్షులు కిషన్ రెడ్డి, మగ్గిడి ప్రవీణ్, మమత, రాజన్న సిమత, తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు పాఠశాలలో బి.ఐ.ఎస్ అవగాహన సదస్సు

భిక్కనూరు, బతుకమ్మ :భిక్కనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాద్ బ్రాంచ్ రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ మాట్లాడుతూ సైన్స్ ద్వారా ప్రమాణాల అవగాహన అనే అంశంపై విద్యార్థులు చిన్నతనం నుండే వస్తువుల నాణ్యత, ప్రమాణాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిత్యజీవితంలో మనం వాడే వస్తువులపై ఐఎస్ఐ ముద్ర ప్రాముఖ్యతను



హాల్ మార్కింగ్, నాణ్యత ప్రమాదంలో సైన్సు

సూత్రాల ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ద్రోహం పడతాయని స్టాండర్డ్ క్లబ్ మెంట ర్ రాజు క్లబ్ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్ర మాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వివిధ ంకాల నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, భవాని ఉపాధ్యా యులు సరిత, అరుణ లలిత విద్యార్థులు ఉన్నారు.

# ముక్కలైన స్థితిలో గుర్తు తెలియని మృత దేహ భాగాల లభ్యం

### ఆనవాళ్లు ఉన్న వ్యక్తి గురించి ఆచూకీ తెలిపితే రూ.10,000 బహుమతి

కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి పట్టణం అశోక్ నగర్ కాలనీ, సీఎస్ఐ చర్చి కాంపౌండ్, సీఎస్ఐ స్కూల్ సమీపంలోన పాడుబడ్డ బావిలో గుర్తు తెలియని పురుషుని మృత దేహ భాగాలు లభ్యమయ్యాయని ఇన్స్ పెక్టర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 2న స్థానికులకు బావి నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించారని, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా తెల్ల ప్లాస్టిక్ కవర్లో మానవ కాళ్ల భాగాలు ఉన్నట్లు గుర్తించారన్నారు. అనంతరం గురువారం రోజు మిగిలిన భాగాలైన తల, రెండు చేతులు కూడా లభించాయన్నారు. ప్రాథమిక విచారణలో మృతుడిని ఇతర ప్రాంతంలో హత్య చేసి, ఆధారాలు దాచే ఉద్దేశ్యంతో శరీరాన్ని ముక్కలుగా చేసి బావిలో పడేసినట్లు అనుమానం వ్యక్తమవుతోందని తెలిపారు. ఈ ఘటనపై కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఆర్.నెం 89/2026, యు/ఎస్ 103(1), 238 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇన్స్ పెక్టర్ తెలిపిన గుర్తింపు వివరాల ప్రకారం మృతుడి వయస్సు సుమారు 25–30 ఉంటుందని, తల పై జుట్టు లేకుండా, ముఖంపై గడ్డం ఉందన్నారు. పెద్ద పళ్ళు కలిగి ఉండి, పాన్ లేదా పరాఖ్ తినే అలవాటు ఉండవచ్చున్నారు. కుడి చేయి మణికట్టుకు నల్ల తాయత్తు కట్టి ఉందని, కాళ్ల లో రెండో కాలి వేలు స్వల్పంగా వంకరగా ఉందని, గ్రే రంగు డానర్ కంపెనీ అండర్వేర్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ వివరాలకు సరిపోలే వ్యక్తులు ఎవరైనా ఇటీవల అదృశ్యమై ఉంటే లేదా ఈ ఘటనకు సంబంధించి ఎవరికైనా ఏమైనా సమాచారం తెలిసి ఉంటే వెంటనే పోలీసులను, లేదా 8712686145 ఈ నెంబర్ కి సంప్రందించాలని ఆయన కోరారు. ఎవరైనా ఉపయోగకరమైన సమాచారం అందిస్తే రూ.10000 నగదు బహుమతి ఇవ్వబడుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



# ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన సీపీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :ఈ నెల 6న డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్ధిపూర్ గ్రామ శివారు లోని కేశపురం గ్రామం పరిధి లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను పురస్కరించుకుని, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య గురువారం సభా ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సభ నిర్వహించనున్న స్థలం, ప్రముఖులు కూర్చునే డి–రింగ్ భద్రతా ప్రాంతం, ప్రజలు కూర్చునే విభాగాలు, ప్రవేశ––నిష్క్రమణ మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకల మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి రాక కోసం సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సభకు హాజరయ్యే అశేష జనవాహినిని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, పాదచారుల సౌకర్యాలు, బారి కేడింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్, అంబులెన్సులు, ఫైర్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బందోబస్తు స్కీమ్ పై స్థానిక పోలీస్ అధికారులు, ఇతర విభాగాలతో సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణ, గుంపు నియంత్రణ వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి అధికారి పూర్తి అప్రమత్తతతో



విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో కలసి పని చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా ముగిసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా దాదాపు 1200 పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డీ.సీ.పీ (ఎ.ఆర్) రామ్ చంద్రరావు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఏసీపీ లు, ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం, సి.ఐలు, రిజర్వు ఇన్స్ పెక్టర్లు, ఎస్సైలు, ఆర్.ఎస్.ఐలు, బందోబస్తుకు ఇతర జిల్లాల నుండి వచ్చినటు వంటి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.